తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

సోమవారం

01 సెప్టెంబర్ 2025

పేజీలు : 10

# కాలుష్య కోరల్లో.. గ్రామాలు..



◆ నిబంధనల ఉల్లంఘన

◆ పరిశ్రమ మాటున అక్రమాలు

◆ అన్ని తెలిసిన్నా.. అధికారులు సైలెంట్

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి):** వర్షాలు వస్తే రైతులంతా సంతోషపడుతుంటారు. కానీ కొత్తమొల్గర గ్రామస్తులు మాత్రం సమస్యతో బాధపడుతుంటారు. కారణం అక్కడి కాలుష్య పరిశ్రమ. ఆ పరిశ్రమ వదిలే వ్యర్థాల వల్ల నీళ్లతో పాటు కాలుష్య పోగతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. అధికారుల అలసత్వం.. గ్రామీణ ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని అసర చేసుకుని ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుంది శ్రీ వెంకటేశ్వర పేపర్ పరిశ్రమ. భూత్పూర్ మండలంలోని కోత్త మ్నెల్గర పరిధిలో రెండు దశాబ్దాల క్రీతం ఏర్పాటు ఆయిన ఈ పరిశ్రమ ముందు పనికిరాని కాగితాలను సేకరించి ముడి సరుకును తయారు చేసి తరలించేవారు. కాలక్రమేనా.. పరిశ్రమను విస్తరించి ఇక్కడే పేపర్ తయారు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పనికి రాని పేపర్, వాటి వ్యర్థాలను సేకరించి పేపరును తయారు చేస్తున్నారు. కాగితం తయారు చేయడానికి ముందు సేకరించిన వర్థాలను, ముడి పదార్థాలను పెద్ద మొత్తంలో నిల్వ చేసిన రసాయనాల నీటిలో నానబెడుతారు. నిరంతరంగా ఆ నీటిని మార్చాల్సి ఉంటుంది. ఆలా కలుషితమైన నీటిని మార్చకుండా ఉపయోగిస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఆ తర్వాత ఆ నీటిని నేరుగా మురుగుకాలువ ద్వారా పరిశ్రమ బయటకు వదులుతున్నారు. అలా విడుదలైన నీళ్లతో పాటు ఘన వ్యర్థాలు, కుళ్ళిన గుజ్జు, రసాయన అవశేషాలు, బొగ్గు, బూడిద వంటి పదర్థాలు వచ్చి పంట పోలాల్లో కలుస్తున్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతుంది. వర్షం పడినప్పుడు ఇక మాటల్లో చెప్పనక్కర్లేదు. అదిక దుర్వాసనతో కూడిన నీరు పరిశ్రమ బయటకు వస్తోంది. అది నేరుగా పంట కాలువల మీదుగా చెరువులోకి వచ్చి చేరుతుంది. దీంతో భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయి. దీనికి తోడు పరిశ్రమ నడిచేటప్పుడు వెలువడే పొగతో వాయు కాలుష్యం ఏర్పడి సమీప నివాసితుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి.



## ఘనంగా గణనాథుని పూజలు

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన యువ నాయకుడు - జంగిలి ఆనంద్**

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**వెల్దండ ఆగస్టు 31 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జంగిలి ఆనంద్ వెల్దండ మండల కేంద్రంలో 3వ వార్డు లోని వినాయకుని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజ కార్యక్రమం నిర్వహించి అంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వ్యాపా విజిత రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్,మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బస్నమోని శ్రీను, క్యాసారపు వెంకటయ్య, భయ మల్లయ్య, బిజెపి యువ నాయకుడు పెల్లి దేవేందర్, రామకృష్ణ, బిఆర్ఎస్ యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్, జంగిలి ప్రసాద్, జంగిలి రవికుమార్, గోరటి రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక అవసరం

**స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లోనూ రిజర్వేషన్ రావాల్సిందే**

**రిజర్వేషన్ వస్తే ఎవరు గెలిచినా అది బీసీ బిడ్డనే అవుతుంది**

**అసెంబ్లీలో భావోద్వేగంతో బీసీ బిల్లుకు మద్దతు పలకాలని కోరిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్, ఆగస్టు 31 (జనంసాక్షి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రక అవ సరమని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు పార్టీల కతీతంగా మద్దతు పలకాలని తెలంగాణ రాష్ట్ర పాడి పశు సంవర్ధక డెయిరీ క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వేడుకున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా భావోద్వేగంతో ప్రసంగిస్తూ బీసీ రిజర్వేషన్ ఆవశ్యకతను వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కారాదని రాబోయే రోజుల్లో చట్టసభల్లో సైతం రిజర్వేషన్ రావాలని అప్పుడే బీసీ బిడ్డలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించి వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ వస్తే అప్పుడు ఎవరు గెలిచినా బీసీ బిడ్డనే గెలిచినట్లు అవుతుందని అన్నారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బిసి రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలకాలని కోరారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే పివి నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో తమిళనాడు రాష్ట్రంలో 69 శాతానికి

## బిజెపి పార్టీలో చేరిన బండ శ్రీశైలం



**వెల్దండ ఆగస్టు 31 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన బండ శ్రీశైలం వెల్దండ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల ఇంచార్జ నరసింహ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధి కోసం తన సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జంగయ్య యాదవ్ బాలస్వామి పరమేష్ చక్రవర్తి గుద్దేటి రామస్వామి రవి శ్రీనివాస్ చారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పద్మా దేవేందర్ రెడ్డి





**చిన్న శంకరంపేట ఆగస్టు 31 (జనం సాక్షి)** పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిద్ధివినాయక యూత్ సభ్యులు నిలిపిన వినాయక మండపంలో బి.ఆర్.ఎస్ యూత్ నాయకుడు ఎల్లోళ్ల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం అలాగే ప్రత్యేక పూజలో బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, పట్టణంలోని బాలగణేష్ యూత్ అసోసియేషన్, శ్రీ గణయూత్ అసోసియేషన్ సభ్యులు నిలిపిన వినాయకుల మండపాలకు విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. యూత్ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ గణనాదుడి కృపతో రాష్ట్రం లోని ప్రజలందరూ ఎల్లపుడు సుబిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. రాష్ట్రంలో మన మెదక్, కామారెడ్డి జిల్లాలు అత్యధిక వర్షాల కారణంగా ప్రజలు పూర్తిగా ఆస్థి నష్టాలు జరిగాయి, కొందరి ప్రాణాలు కూడా కోల్పోయారు కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచ్ లు తాజా మాజీ ఎంపీటీసీ లు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

- కల్వకుర్తి సిఐ నాగార్జున

**ఊర్కొండ ఆగస్టు 31, (జనం సాక్షి) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమని వారి శేష జీవితం సంతోషంగా గడపాలని కల్వకుర్తి సిఐ నాగార్జున అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఊర్కొండ పోలిస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ భూపతి రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 35 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ భూపతి రెడ్డి పదవి విరమణ చేయడం గొప్ప విషయమని అన్నారు.అనంతరం స్థానిక ఎస్సై కృష్ణదేవ సిబ్బందితో కలిసి శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాజా మాజీ ప్రజా ప్రతి నిధులు,నాయకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2బీహెచ్ కేలో అన్నదాన వితరణ



**వనపర్తి,ఆగష్టు31 (జనంసాక్షి):**
వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని చిట్యాల రోడ్డు డబుల్ బెడ్ రూముల కాలనీలోని వినాయక మంటపం వద్ద కాలనీ ప్రముఖులు తెన్నేటి శ్రీనివాసులు, సుజాత దంపతులు ఆదివారం అన్న ప్రసాద వితరణను నిర్వహించారు. ఈ అన్నదాన వితరణలో భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మండ్ల రాజు, వినోద్ కుమార్, పాలకొండ శంకర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ ,ఎన్. శ్రీనివాసులు మేస్త్రి, సిద్ధూ, సాయికుమార్, ఆటో శ్రీనివాసులు డ్రైవర్ శ్రీనివాసులు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ప్రత్యేకస్థానం

- రాష్ట్ర సేవాదళ్ సలహాదారులు సుభాష్ ఖత్రి

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 31 (జనం సాక్షి):**
కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ప్రత్యేక స్థానం ఉందని రాష్ట్ర సేవాదళ్ విభాగం సలహాదారులు సుభాష్ ఖత్రి అన్నారు. చివరి ఆదివారం సందర్భంగా పట్టణంలోని రాజు గృహకల్పలో సుభాష్ ఖత్రి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గజగౌని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. సుభాష్ ఖత్రి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ విభాగం ముందుండి పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సేవాదలకు ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. జిల్లాలో సేవాదళ్‌ను మరింతగా బలోపేతం చేయాలని కోరారు. ప్రతి నెల చివరి ఆదివారం సేవాదళ్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమలో రామ్ చందర్, ఎండి షరీఫ్, ప్రభాకర్, సేవాదళ్ అసెంబ్లీ ఇన్చార్జి జగదీష్, పట్టణ అధ్యక్షులు అలీ, అశోక్, వెంకటలక్ష్మి, యూసుఫ్, శ్రీరాములు, నారాయణ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గణనాధునికి సతీ సమేతంగా జిల్లా ఎస్పీ పూజలు

**వనపర్తి బ్యూరో ఆగస్టు 31 జనంసాక్షి**
వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన వినాయక మండపంలో ఆదివారం గణ నాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీ సమేతంగా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్స వాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడా లని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహా గణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని, ప్రజలందరూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని అపోహలకు గురి



కావద్దని,ఏదైనా సమస్య ఉన్న ఏదైనా సమాచారం ఉన్నట్లయితే డయాల్ 100,స్థానిక పోలీసులు సమాచారం అందించాలని ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కాలనీ వాసులకు జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి ,తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు, బండి అపర్ణ వినాయక మండప నిర్వాహకులు కాలనీవాసులు, ఎస్పీ సీసీ, మధు, సూరా రవీందర్, పురుషోత్తంశెట్టి, నరేంద్రచారి, భాస్కర్ నాయక్, గట్టయ్య, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రవి కుమార్ రెడ్డి, వెంకట్ స్వామి, రామకృష్ణ, కాలనీ మహిళలు అశ్విని, ప్రసన్న, మంజుల, పల్లవి, నేహా, మానస, లలిత, సరస్వతి, భారతి, సూర్య కళ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసాను అందించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు రాములు



**జడ్చర్ల, ఆగస్టు 31 (జనం సాక్షి):**
వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా రూ.12 వేల 5 వందలను ప్రభుత్వం వెంటనే అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఏ. రాములు డిమాండ్ చేశారు. ఆదివారం జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు పి. జగన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్ర మానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షులు ఏ. రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయలేదని వెంటనే ప్రభుత్వం అర్హులైన ప్రతి వ్యవసాయ కూలీకి ఆత్మీయ భరోసాను అందించాలని, పట్టణాల్లో లేబర్ అడ్డాలపై పనిచేస్తున్న మహిళా కూలీలకు భద్రత కల్పించాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు జగన్, కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయి ంచాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులు దొరకక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూలీలకు ప్రభుత్వం పని కల్పించాలని, పట్టణ ప్రాంతాల్లో ఉండే వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనులను ప్రారంభించి రోజు కూలి 8 వందలు అందించాలని అన్నారు. సెప్టెంబర్ నెలలో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా మస్కూరి నవీన్, కార్యదర్శిగా ఈర్లపల్లి యాదయ్య లతోపాటు 18 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో హనుమంతు, శివ లీల, పాండు, జయరాములు, సాయిలు, ఇస్తారయ్య, లక్ష్మయ్య, శ్యాంసుందర్, సత్యం, రామచంద్రమ్మ, శివమ్మ, లక్ష్మమ్మ, మహేష్, భాస్కర్, నాగరాజు, శివాజీ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను చాటుకోవడం అభినందనీయం

- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్



**జడ్చర్ల, ఆగస్టు 31 (జనం సాక్షి):**
సో సెల్ మీడియా అందుబాటు లోకి వచ్చిన తర్వాత మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా ప్రతిభ ఉన్న యువతి, యువకులు షార్ట్ ఫిలిం ద్వారా తమ ప్రతిభను చాటుకోవడం అభినంద నీయమని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం జడ్చర్ల మండల పరిధిలోని మీనాంబరం శివాలయంలో ఎస్ఆర్ఎఫ్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత షరీఫ్, డైరెక్టర్ జహీర్ ల ఆధ్వర్యంలో హీరో వెంకీ రొంపెల్లి, హీరోయిన్ విజయలక్ష్మి లతో నిర్మిస్తున్న మావోడి పెళ్లి షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవానికి బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి కళాకారులు షార్ట్ ఫిలింల ద్వారా తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను, మానవ విలువలను షార్ట్ ఫిలింల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని, మావోడి పెళ్లి షార్ట్ ఫిలింకు గేయ రచయితగా గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా పాటలను అందించానని అభిమానులు, శ్రేయోభిలాషులు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డిఓపి శంకర్ ఎమ్మెస్, మేకప్ మెన్ రమేష్, అసిస్టెంట్ కెమెరామెన్ రవితేజ పాల్గొన్నారు.

## నర్వలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**నర్వ ఆగస్టు 31 (జనంసాక్షి):**
నర్వ మండల కేంద్రంలో ఆదివారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేసే కార్యాచరణ కోసం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అజిత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుల పట్ల అవిశ్వాస నమ్మకంతోనే బిజెపి పార్టీలోకి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వచ్చి చేరుతున్నారని, ఇంకా స్థానిక ఎలక్షన్ల రిజర్వేషన్లు కరారు అయ్యేవరకు బిజెపి పార్టీ చాలా పుంజుకుంటుందని ఈసారి స్థానిక సమరంలో గట్టిపోటీ ఇవ్వబోతున్నామని లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. పసుల నీరజ్ అడ్వకేట్ అధ్వర్యంలో ఉందెకోడ్ గ్రామంలో కాంగ్రెస్ నుంచి బిజెపిలో పలు కార్యకర్తలు చేరారు. ఉందెకోడ్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ హరిజన్ కృష్ణయ్య నరసింహ,గజ్జి నరసింహ, అప్పంపల్లి కురుమ య్యలను కండువా కప్పి బిజెపి పార్టీకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి నర్సింహులు గ్రామ భూత్ అధ్యక్షులు జానంపేట రమేష్,విజయ్ గౌడ్, లక్ష్మన్ గౌడ్ జగన్న తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన శోభాయాత్రలకు పోలీసుల పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**గణేష్ నిమజ్జనం ఉత్సవ సమితి తీర్మానించిన 6వ రోజు 10వ రోజు మాత్రమే నిర్వహించుకోవాలి**

**గణేష్ నిమజ్జనం శోభయాత్రలు సాయంత్రం 4 గంటలకు ప్రారంభించి రాత్రి 10 గంటలకు పూర్తిచేయాలి**

**భక్తులు వీక్షించే సమయంలో గణేష్ నిమజ్జనం శోభాయాత్రను నిర్వహించుకోవాలి**

**నిర్వాహకులు శాంతియుతంగా వినాయక నిమజ్జనం పూర్తి చేయాలి**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 31 (జనంసాక్షి)**
వనపర్తి జిల్లాలో వినాయక చతుర్థి నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించుకుని, ఆ గణనాథుని నిమజ్జనం ,గణేష్ ఉత్సవ సమితి వారు వేద పండితులను సంప్రదించి శుభ దినం రోజులైన 6వ,10వ రోజు మాత్రమే నిమజ్జనం, శోభాయాత్రలను,సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండగ సందర్భంగా మన జిల్లాలో పట్టణాలలో, గ్రామాలలో అనేక గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకున్నాం, వినాయక చవితి పర్వదినం నుండి భక్తి ప్రపత్తులతో ఆదర్శప్రాయంగా, శాంతియుతంగా వివిధ రూపాలలో వివిధ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించుకున్నాం. వినాయక చవితి పర్వదినంలోని చివరి ఘట్టం నిమజ్జన కార్యక్రమం. కూడా సంస్కృతి సంప్రదాయాలను జాతీయ సమైఖ్యతను చాటి చెప్పే విధంగా ముగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,వినాయక ఉత్సవ సమితి సభ్యులు తీర్మానించిన సమయంలో 6వ 10వ రోజుల్లో మాత్రమే తప్పనిసరిగా నిమజ్జనం చేయాలి, మీ వినాయకుల శోభాయాత్ర రోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారం భించి భక్తితో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శిస్తూ భక్తులు వీక్షించే విధంగా క్రమశిక్షణతో రాజీవ్ చౌక్ చేరుకొని ప్రతి అడుగు భక్తి శ్రద్ధలతో వేస్తూ, ట్రాఫిక్ ఆంక్షలు పాటిస్తూ సాధారణ పౌరులకు, ప్రజలకు ఏ వర్గానికి అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు కలిగించకుండ. అతి ధ్వనులైన డీజే సౌండ్స్ ఉపయో గించకుండా ఆకతాయి చేష్టలు లేకుండా సంప్రదాయబద్ధంగా భజనలు, డోలు సన్నాయిలతో, మేళ తాళాలు,డప్పు వాయిద్యాలతో,కోలాటాలతో శోభాయాత్రను ముందుకు తీసుకొనివెళ్లి శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా శోభాయాత్ర నిర్వహించుకొని నిమజ్జనంచేసి గణేషుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బులియన్ మర్చంట్స్ సమాజ సేవలో తరించాలి



**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, ఆగస్టు 31 (జనంసాక్షి):** ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం వెండి తదితర ఆభరణాల వ్యాపారానికి అత్యంత ఆదరణ ఉందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. బులియన్ మర్చంట్స్ వ్యాపారంలో రాణిస్తూనే సమాజ సేవలో కూడా పాల్గొని తరించాలి. ఆదివారం మాజీ మం త్రి తన నివాసంలో స్థానిక బులియన్ మర్చంట్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. పట్టణ బులి యన్ మర్చంట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బంగా రు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణు ఆచారి, కోశాధికారి ఆవు శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు భా స్కరాచారీ, శ్యాంసుందర్ ఆచారి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్ర మములో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నంది మల్ల అశోక్, కె.మాణిక్యం,గన్నోజ మోహన్, రవి ప్రకాష్ రెడ్డి,ఉంగ్లం తిరుమల్,కంచ రవి,మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, సునీల్ వాల్మీకి,సాయి ప్రసాద్ యాదవ్, ఎ.కె.పాషా, మునికుమార్, బొడ్డుపల్లి సతీష్,తోట శ్రీను పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై రాజకీయ నాయకులతో సమీక్ష

**చిన్న శంకరం పేట ఆగస్టు 31( జనం సాక్షి)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలతో గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు ఆయన మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికాల దృష్టికి తీసుకురావాలని సూచించారు సెప్టెంబర్ 2న తుది జాబితాసమర్పిస్తామని తెలిపారు.



## రైతుల దరఖాస్తుల వేగవంతం



**చిన్నశంకరంపేట ఆగస్టు 31(జనం సాక్షి)**
రెవెన్యూ సభల్లో వచ్చిన రైతు దరఖాస్తులను ఆదివారం చిన్నశంకరంపేట తాసిల్దార్ మాలతి, తాసిల్దార్ కార్యాలయం సిబ్బందితో పరిశీలిస్తున్నారు. భూ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు దరఖాస్తుల వెరిఫికేషన్ చేపడుతున్నట్లు తాసిల్దార్ మాలతి తెలిపారు. అవసరమైన భూ సమస్యల వాటికి నోటీసులు ఇంతకుముందే అందించినట్లు తెలిపారు.

## అన్నదాతను ఆదుకుంటాం : మైనంపల్లి



**బాధిత కుటుంబానికి పరామర్శ**

**పాపన్నపేట,ఆగస్టు 31 (జనంసాక్షి):**
భారీ వర్షాలతో నష్టపోయిన అన్నదాతను ఆదుకుంటామని మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంత రావు పేర్కొన్నారు. ఆదివారం కుర్తివాడ గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పనిచేశామన్నారు. గతంలో ఈ స్థాయి వరదలు చూడలేదని అన్నదాతలు చెప్పారని ఆయన అన్నారు. కాగా..నాగ్సాన్ పల్లి మాజీ సర్పంచ్ భూదేవి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్,గౌస్,నరేందర్ గౌడ్,రమేష్ గౌడ్,శ్రీధర్ తదితరులు ఉన్నారు.






## శాంతియుతంగా.."మిలాద్ ఉన్నభి" పర్వదినాన్ని జరుపుకోవాలి

**- హద్నూర్ ఎస్సై డి.సుజిత్**

**న్యాల్ కల్, ఆగస్టు 31, (జనం సాక్షి) :**
శాంతియుతంగా, సామరస్యంగా, ప్రశాంతమైన వాతావరణంలో.."మిలాద్ ఉన్నభి" పర్వదినాన్ని జరుపుకోవాలని, ఈ మేరకు పోలీసుల సహకారం సంపూర్ణంగా ఉంటుందని, నిర్వాహకులు సైతం పోలీసులకు పూర్తిగా సహాయ, సహకారాలు అందించాలని హద్నూర్ ఎస్సై సుజిత్ సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో.. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో "శాంతి కమిటీ సమావేశం"ను ఏర్పాటు చేశారు. ఈనెల 8న న్యాల్ కల్ మండలంలో నిర్వహించే.."మిలాద్ ఉన్నబి" పర్వదినం జరుగనుందని, వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం ఉత్సవాలు జరిగే ఆస్కారం ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై సూచించారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా పండగలను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మిలాద్ ఉన్నభి నిర్వాహక భక్తులు ఆసిఫ్, ఉస్మాన్, సలీం, కుద్భోదీన్, షబ్బీర్, షఖీల్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ

**చిన్న శంకరంపేట. ఆగస్టు 31 (జనం సాక్షి)**
ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పదని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన నరసింహారావు ఆదివారం పదవి విరమణ కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగింది. కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ 33 సంవత్సరాలు పోలీసు వ్యవస్థలో పనిచేసి అంకితభావంతో నిబద్ధతతో ఉద్యోగ ధర్మం పనిచేసే వారి సేవలు మరువలేమని తెలిపారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన నరసింహారావు దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ. వెంకట్ రాజా గౌడ్ ఎస్సైలు నారాయణ గౌడ్, చైతన్య కుమార్ రెడ్డి, రాజేష్, సృజన, తోటి కానిస్టేబుల్లు, హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ హిత లంబోదరా.. నమో నమః

## - మట్టి ప్రతిమలతో పర్యావరణ రక్షణ - కనువిందు చేస్తున్న గణనాథ ప్రతిమలు






**సంగారెడ్డి, ఆగస్టు 31 (జనం సాక్షి)**
మన పూర్వీకులు మట్టి విగ్రహాలు నియమ నిష్టలతో వారే సొంతంగా తయారు చేసేవారు. రానురాను కాలానుగుణంగా మార్పులు వచ్చి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేయడం పెరిగింది. వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యమవుతుంది. విగ్రహాలకు వాడే రంగులు విషపూరిత రసాయనాలతో నీటిలోని జీవులు మృతి చెందుతున్నాయి. చిన్నతనం నుంచే విద్యార్థినులు పర్యావరణంపై అవగాహన పెంచుకుంటే రాబోయే తరాల వారికి ప్రకృతిని కాపాడిన వాళ్లమవుతారు. అందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాడానికి కృషి చేయాలని చెబుతున్నారు.

**కనువిందు చేస్తున్న గణనాథ ప్రతిమలు**
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మట్టి గణనాథ ప్రతిమలు కనువిందు చేస్తున్నాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు సదాశివాపేట, పఠాన్ చెరువు, జహీరాబాద్, జోగిపేట, న్యాల్కల్, రాయి కోడ్, ఝరాసంగం, నారాయణ్ ఖేడ్, హత్నూర, మునిపల్లి, కంది, కొండాపూర్ పట్టణ, మండల కేంద్రాలలో వివిధ రకాల మట్టి గణపతి ప్రతిమలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. గజవాహనం, మయూర వాహనం, నంది వాహనం, మూషిక వాహనం, గరుడ వాహనంపై అధిష్ఠించిన గణపతులు ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. పార్వతీపరమేశ్వర సహిత గణనాథులు, కుమార స్వామి సహా గణనాథులు, సింహాసనంపై అధిష్ఠించిన గణనాథులు, పద్మాసన మూర్తులు ఇలా ప్రతి విగ్రహం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఆయా మట్టపాల వద్ద గణపతి ప్రతిమలకు నిర్వాహకులు రోజు పూజలు నిర్వహించి అన్నదానం చేస్తున్నారు.

# జిల్లా ప్రజలను గణనాథుడు చల్లగా చూడాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జనం సాక్షి):**
జిల్లా ప్రజలను గణనాథుడు చల్లగా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా వినాయకుడికి కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు జిల్లా ప్రజలను అందరిని సుఖ బి సంతోషాలు,శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు వివరించారు.

# కాలుష్య కోరల్లో గ్రామాలు



**ఈపీటీ ప్లాంట్ ఎక్కడ..**
పేపర్ పరిశ్రమ ఏదైనా పెద్ద ఎత్తున దుర్వాసనతో కూడిన రసాయనాల నీరు బయటకు వస్తోంది. ఆ నీటిని బయటకు వదలకుండా ఈపిటి ప్లాంట్ ఏర్పాటు చేసి అందులో నిల్వ ఉంచాల్సిన అవసరం ఉంది. నీరు అవిరి, శుద్ధి అయిన తర్వాత బయటకు వదలాలి. అనంతరం మిగిలిన గుజ్జును, చెడు వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా తరలించాల్సి ఉంటుంది. అవేవి కాకుండ "శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్" యాజమాన్యం నేరుగా పంట కాలువలోకి వదులుతోంది. ఆ పరిశ్రమ నీరు పాత మ్నెల్గర చేరువులోకి చేరటంతో వ్యవహారం బయటకి వచ్చింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు కంపెనీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రాత్రికి రాత్రి కొంత నీటిని ట్యాంకర్ల ద్వారా తిరిగి తోడి మరో చోటకు తరలించే ప్రయత్నం చేసింది.

**ఫిర్యాదు చేసినా..**
గ్రామస్థుల ఫిర్యాదుతో ఆగమేఘాల మీద పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అదికారలు సదరు కంపెనీని పరిశీలించారు. వ్యర్థాలను, వినియోగిస్తున్న రసాయనాలు, బయటకు వదులుతున్న నీటి నమూనాలు సేకరించారు. కానీ, రెండు నెలలు కావస్తున్న అటు అదికారుల నుంచి రిపోర్ట్ బయటక రాకపోగా.. చర్యలు చేపట్టలేదు. దీంతో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా పరిశ్రమ నిరంతరంగా నడుస్తు భారీ ఎత్తున వ్యర్థాలను బయటకు వదులుతోంది.

**భారీ ఎత్తున కలప వినియోగం..**
పేపర్ పరిశ్రమ నిర్వహణకు స్టీమ్ వ్యవస్థను ఉపయోగిస్తారు. విద్యుత్ తో కూడిన స్టీమ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే భారీగా ఖర్చుతో కూడుకున్నది. దీంతో కలపను ఉపయోగించి స్టీమ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల ఉన్న గ్రామాల నుంచి భారీ ఎత్తున అక్రమంగా కలపను సేకరిస్తున్నారు. టన్నుల కొద్ది కలపను నిల్వ చేసుకుని రాత్రిభవళ్లు కాలుస్తున్నారు. పరిశ్రమ నుంచి వచ్చే పోగతో సమీప పోలాల్లోని రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొలం పనులు చేసుకునేందుకు జంఖుతున్నారు. భారీ ఎత్తున చెట్లను నరికి బహిరంగంగానే కలపను తరలిస్తున్నారు.

**అధికారుల చర్యలేవి..**
కాలుష్య పరిశ్రమలు ఇంత చేస్తున్న పిసిబి అధికారులు మాత్రం తమకు సంబంధమే లేనట్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏలాంటి నిబంధనలు పాటించకుండ యథేచ్చగా తమ కార్యకలాపాలను సాగిస్తున్న "శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్" యాజమాన్యంపై చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసినప్పుడు పర్యటించి సమస్యను గుర్తించినా.. నమూనాలు సేకరించడం, నివేదికను తయారు చేయడం వరకు మాత్రమే పరిమితమవుతున్నారు. క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం, కట్టడి చేయటం లాంటి వాటిపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలొస్తున్నాయి.

# ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం




**ఇసంగారెడ్డి, ఆగస్టు 31 (జనం సాక్షి)**
హాకీ క్రీడాకారుడు, భారతదేశానికి ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ తెచ్చి, దేశ జాతీయ జెండాను రెపరెపలాడించి, హాకీ మాంత్రికుడిగా, దేశ సైన్యంలో మేజర్ గా పని చేసిన గొప్ప మహనీయుని జయంతిని పురస్కరించుకొని, అమెచ్యూర్ కుంపు అసోసియేషన్ ముజీబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివాపేట పట్టణంలో క్రీడాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం వ్యాయామ ఉపాధ్యాయులు మన్సూర్, కుంగ్ ఫు కరాటే శిక్షకులు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. సదాశివపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి సిద్దాపూర్‌లో గల ఈద్గా మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వివిధ పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్రీడా పోటీలలో సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్, మోనో ప్లే, సెయింట్ మేరీస్, శ్రీ వికాస్, లిటిల్ బర్డ్స్, ఆక్స్ఫర్డ్, మైనార్టీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మన్సూర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు కూడా ధ్యాన్ చంద్ లాగా ఎదగాలని ఆకాంక్షించారు. సదాశివపేట పట్టణంలో మంచి అనుభవకులైన క్రీడా కోచ్ లు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ రిఫరీ, గ్రాండ్ మాస్టర్, ఎండి సాజిద్, భవిత కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్, షఫీ, రాఫె పటేల్, మాజీ కౌన్సిలర్ నసీరుద్దీన్, ఈద్గ కమిటీ సభ్యులు జలీల్, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరంగం రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కలాల్ శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం నాయకులు బండారి పాండు, రామకృష్ణారెడ్డి, భాస్కర్, మహేష్, ఆనంద్, శ్రీధర్ ,శివ ,పవన్ ,ప్రవీణ్, కాసిం, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**జనం సాక్షి/ కొల్చారం**
గత 15 రోజులుగా కొల్చారం మండలానికి యూరియా రాకపోవడంతో శనివారం రంగంపేటలో రైతులు రాస్తారోకో చేసిన విషయం తెలిసింది ఈ నేపథ్యంలో ఆదివారం కొల్చారం మండలంలోని రంగంపేట సహకార సంఘం, కొల్చారం సహకార సంఘం, దుంపలకుంట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలకు మూడు లారీల యూరియాను అధికారులు సరఫరా చేశారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున రంగంపేట, ఎనగండ్ల, కొల్చారం రైతులు వేదిక ల వద్దకు దీంతో కొద్దిసేపు ఎనగండ్ల, రంగంపేట రైతు వేదికల వద్ద ఒకరినొకరు తోసు కోవడంతో తోపులాట జరిగింది. దీంతో ఆయా రైతు వేదికల వద్దకు పోలీసులు చేరుకుని రైతులకు నచ్చజెప్పి వరుస క్రమంలో నిలబెట్టారు. వరుస క్రమంలో వచ్చిన



రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు టోకెన్ లు జారీ చేశారు. వ్యవసాయ అధికారులు ఇచ్చిన టోకెన్ల ఆధారంగా ఒక్కో రైతుకు రెండు బస్తాల ఏరియాను సహకార సంఘం సిబ్బంది, అగ్రోస్ రైతు సేవ కేంద్రం సిబ్బంది యూరియా పంపిణీ చేశారు.



# ముదిరాజ్ గణేష్ నిమజ్జన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా కావలి నరసింహ**

**జడ్చర్ల, ఆగస్టు 31 (జనం సాక్షి):** ముదిరాజ్ గణేష్ నిమజ్జనం పట్టణ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ల ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కమిటీ ఏర్పడి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా గణనాధులకు ఘనంగా స్వాగతం పలికేందుకు ముదిరాజ్ పెద్దలు చర్చించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కావలి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా నీరడీ శివకుమార్, కోశాధికారిగా గడ్డి పాండు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కావలి నరసింహ మాట్లాడుతూ ముదిరాజ్ నిమజ్జన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గణనాథులకు ఘనంగా స్వాగతం పలుకుతామని, నిమజ్జనం సందర్భంగా మండపాల నిర్వాహకులకు అన్న ప్రసాద వితరణ, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలును సందర్శించిన డిఫెన్స్ కౌన్సిల్




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ ఎన్. నాగేశ్వరీ ఆదివారం మహ బూబ్ నగర్ జైలును సందర్శించారు. అక్కడ ఉన్న జైలు సూపర్డెంట్ ను కలిస్ అక్కడ వున్నా ఖైదీలతో మాట్లాడారు. వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ద్వారా మంచి జరుగుతుందని తెలిపారు. వారికి భోజనాలు సరైన సదుపాయాలు అందు బాటులో ఉన్నాయా లేదాఅని తెలుసు కున్నారు. వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ గురించి వివరించారు. అప్పటికప్పుడు ఇద్దరు ఖైదీలను విడిపించారు.

# నడిగడ్డ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**మల్దకల్ ఆగస్టు 31 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో ఆదివారం నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరంఆధ్వర్యంలో ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పొందిన పదిమంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు సాయన్న, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, కాజా బాషా,బషీర్ అహ్మద్, మద్దిలేటి, వెంటేష్ శెట్టి, రామ్మూర్తి,చంద్రశేఖర్‌లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్,మీడియా కార్యదర్శి రాజు సాగర్,కె నారాయణ,కృష్ణ గౌడ్,నాగేష్, బుచన్న తదితరులు పాల్గొన్నారు.



# యువత రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామ యువత ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరా న్ని నారాయణపేట ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగ ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాత లుగా ముందుకు రావాలని చెప్పారు,రక్తదానంపై ఉన్న వివిధ అపోహలను మూఢన మ్మకాలను నమ్మకుండా రక్తదానం చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. యువకులలో రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్న పేరపళ్ళ గ్రామ యువ మండలి సభ్యులను అభినందించారు,మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్



మాట్లాడుతూ రక్తదానం చేయుటకు ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 24 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లుశిబిర నిర్వాహ కులు వెంకట్ రాములు గౌడ్ ,భీమేష్, ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, శ్రీనివాస్,కుంటి వెంకటప్ప ,వర్క్యార్ వెంకట్ రెడ్డి ,రాజు, బసప్ప లు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**చిన్నశంకరంపేట: ఆగస్ట్31 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను ఆదివారం మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలో మెదక్-చేగుంట ప్రధాన జాతీయ రహదారిపై భాజపా కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర మైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా నాయకులు జనగామ మల్లారెడ్డి, సురేష్ గౌడ్, మూర్తి శంకర్, నైనా పోయిన దశరథం, రోడ్ల నరేందర్ రెడ్డి, ఆకుల రాజు, మేడి శ్రీనివాస్, ఉపాసన మంజుల, దర్జీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.






సురేష్ రెడ్డి,పరమేష్,అనిల్,శ్రీశైలం, సైదులు,ఈశ్వర్,సాయి,కంఠం రాజు తదితరులు పాల్గొన్నారు.



**శివ్వంపేట ఆగస్ట్ 31 జనంసాక్షి:**
కాంగ్రెస్ జాతీయ నేత, ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా బిజెపి శివ్వంపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శివ్వంపేట లోని తూప్రాన్- నర్సాపూర్ ప్రధాన రోడ్డుపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి సీనియర్ నాయకులు దొంతి కుంట నర్సారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వినోద్, బొద్దుల శ్రీనివాస్ గౌడ్, గుల్లయ్యగారి శ్రీనివాస్, ఎస్టి మోర్చా అధ్యక్షులు భాస్కర్, బూత్ అధ్యక్షులు రాజు, శివశంకర్ ప్రభు,చరణ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ ఆగస్టు 31 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహూల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు కురిమిద్ది,యాదగిరి,మండల ఇన్చార్జి బోడ నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,జిల్లా నాయకులు శ్రీనివాస చారి, జంగయ్య యాదవ్,గుద్దేటి రామస్వామి,సీనియర్ నాయకులు చక్రవర్తి గౌడ్,పరమేష్ మట్ట జూలూరి బాలస్వామి,కంఠ శివప్రసాద్,సుబ్బయ్య గౌడ్

**పాపన్నపేట, ఆగస్టు 31 (జనంసాక్షి) :**
బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పీఎం నరేంద్ర మోదీ మాతృమూర్తి పై చేసిన వ్యాఖ్యలను భాజపా శ్రేణులు తీవ్రంగా ఖండించారు. దేశంలో అవినీతి మయమైన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీకి నష్టమన్నారు. ఈసందర్భంగా ఆదివారం పాపన్నపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,జిల్లా నాయకులు బికొండ రాములు,శ్రీరామ్ నరేష్,భాగేష్,తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేట, ఆగస్టు 31 (జనంసాక్షి) :**
బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పీఎం నరేంద్ర మోదీ మాతృమూర్తి పై చేసిన వ్యాఖ్యలను భాజపా శ్రేణులు తీవ్రంగా ఖండించారు. దేశంలో అవినీతి మయమైన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీకి నష్టమన్నారు. ఈసందర్భంగా ఆదివారం పాపన్నపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,జిల్లా నాయకులు బికొండ రాములు,శ్రీరామ్ నరేష్,భాగేష్,తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్‌ను రద్దు చేస్తూ ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

**పిఆర్‌టియు మెదక్ జిల్లా శాఖ**

**జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు రేపటి ధర్నాకు హాజరై మహాధర్నాను విజయవంతం చేయండి**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జనం సాక్షి):** ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అశనిపాతముగా మారిన సిపిస్‌ను రద్దు చేసి ఓపిఎస్ విధానమును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ వద్ద పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు మెదక్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి రావాలని మెదక్ జిల్లా పిఆర్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ళ శ్రీనివాస్, సామ్యా నాయక్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరిస్తామానిన చెప్పిన ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు అన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసే వరకు పిఆర్టియు పోరాటం చేస్తుందని సిపిఎస్‌ను రద్దు చేయాలనే ఏకైక అజెండాతో రేపు తలపెట్టిన మహా ధర్నాకు ఉపాధ్యాయులు నల్లటి చొక్కలు లేదా టీ షర్ట్స్ మహిళా ఉపాద్యాయులు నల్లటి సారీస్ దరించి రేపటి మాహాధర్నాకు జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వనికి కనువిప్పు కలిగే విధంగా రేపటి మహాధర్నా ఉండాలని వారు ఒక ప్రకటనలో ఉపాధ్యాయ సోదరులను కోరారు. ఈ కార్యక్రమములో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి, జిల్లా బాధ్యులు సంగమేశ్వర్, నరేందర్ రెడ్డి, నందరామ్ రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దారుణ హత్య

**- పరారీలో ఉన్న భర్త చోటే మియా**
**- నిందితుని కోసం డాగ్ స్క్వాడ్ తో పోలీసుల గాలింపు చర్యలు**



**రేవల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)** మహిళ రాత్రి సమయంలో తన ఇంట్లో నిద్రిస్తుండగా మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన గోపాలపేట మండలంలోని పోలికేపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోలికేపహాడ్ గ్రామంలో బీసీ కాలనీలో చోటిమియా, షేక్ మహముధ భార్యభర్తలు ఇద్దరూ నివసిస్తున్నారు. శనివారం రాత్రి భార్య భర్తలు ఇద్దరూ గ్రామంలోని తాడి దుకాణం దగ్గర గొడవ పడి రాత్రి సమయంలో ఇద్దరూ ఇంటికి వచ్చారని గ్రామస్తులు తెలిపారు. తెల్లారేసరికి భార్య షేక్ మహాముద ఇంట్లో విగజీవిలా రక్తం మడుగులో ఉండటాన్ని గమనించిన ఇంటి పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సంఘటనా స్థలాన్ని వనపర్తి సీఐ కృష్ణయ్య, గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తన సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, ఆమె తలపై గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధంతో దాడి చేసి, ఎడమ చెంపపై కత్తితో కోసి చంపారన్నారు. ఆమె భర్త ఆమెను హత్య చేసి కనిపించకుండా పోయాడని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. కుమారుడు షేక్ మజార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గణపతి పూజ

**- విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్న రవితేజ రెడ్డి**



**కొల్చారం/జనం సాక్షి**
చిన్న ఘనపూర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ విగ్నేశ్వరుని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు యబన్నగారి రవితేజ రెడ్డి. ఈ సందర్భంగా యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమ సాయికిరణ్, బ్రిజాస్ రెడ్డి, బట్టి గారి సురేందర్, సాతేల్లి అంజి, మాజీ ఎంపిటిసి ఆదామ్, మల్లేశం విట్టల్, గడ్డం, రాజు, సోమ నరసింహులు, పుల్లబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



తుక్కాపూర్ హనుమాన్ టెంపుల్ లో శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో అపర్ణ ఆంజనేయులు, స్వప్న సిద్దప్ప, శ్రీశైల సంగమేశ్వర్, సువర్ణ చంద్రప్ప, కవిత శేఖర్, ఐదుగురు దంపతులు భక్తిశ్రద్దలతో వినాయకుడి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని విగ్నేశ్వరుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ యొక్క పూజా కార్యక్రమంలో పూజారి మహేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నిమర్జనానికి బయలుదేరిన గణనాథుడు**



ఐదు రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడు కొల్చారం గ్రామంలోని పురవీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చి నిమజ్జనానికి బయలుదేరాడు. గణేష్ యూత్ సభ్యులు, చిన్నారులు కోలాహలంగా నిమర్జనానికి తీసుకెళ్లారు. ఇందులో పాల్గొన్న వారు కిట్టు పంతులు, చౌరి గారి భాస్కర్, చౌరి గారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చుంచనకోట గుట్టల్లో చిరుత పులి సంచారం

**- లేగ దూడను వెంటాడి హతమార్చిన చిరుత**



**చేర్యాల ఆగస్టు 31 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలో చిరుత పులి కలకలం రేపింది. చుంచనకోట గుట్ట ఆవరణలో అదే గ్రామానికి చెందిన యాట కనకయ్య తన వ్యవసాయ బావి వద్ద ఆదివారం ఉదయం పశువులను వదిలి ఇంటికి వెళ్లి తిరిగి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూసేసరికి రక్తం మరకలతో లేగ దూడ అరుపులు వినిపించగా పెద్దగుట్ట వరకు వెళ్లి చూడగా ఓ బండరాయిపై లేగ దూడను చిరుత పులి చంపి వదిలి వెళ్లిందని చిరుతపులిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయమై వెంటనే ఫారెస్ట్ అధికారి వై. రాములు సంఘటన స్థలానికి చేరుకొని ఆరా తీసి పులి, జౌకల్ పెద్ద నక్క తిరుగుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో చుంచనకోట, కడవేరుగు, పోతిరెడ్డిపల్లి పరిసర ప్రాంత ప్రజలు పశువులు ఇంటి వద్దనే కట్టేసి ఉంచాలని, పంట పొలాలకు రక్షణగా ఉచ్చులను ఎక్కడ పెట్టవద్దని ఉచ్చులు పెట్టినచో వైల్డ్ లైట్ యాక్ట్ 1972 చట్టం ప్రకారం జైలు శిక్ష చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, ప్రజలు వ్యవసాయ బావులు, పొలం పనుల కొరకై గుంపులుగా వచ్చి సాయంత్రం 6 గంటల లోపు ఇంటికి చేరుకోవాలని సూచించారు.

# పెను ప్రమాదకర రోడ్డుకు మరమ్మతులు

**న్యాల్ కల్, ఆగస్టు 31 (జనం సాక్షి) :** దశాబ్ద కాలంగా కనీస మరమ్మతులకు నోచుకోక పోవడం, ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలతో అత్యంత పెను ప్రమాదకరంగా మారిన రోడ్డుకు ఓ యువకుడు మరమ్మతులు చేపట్టి తన సేవా నిరతిని చాటుకున్నాడు. మండలంలోని చాల్కి, చీకూర్తి - హుస్సేన్ నగర్, బీదర్ రోడ్డు పై ఏర్పడ్డ అత్యంత ప్రమాదకర గోతుల్లో తన సొంత నిధులతో మట్టివేసి మరమ్మత్తులు చేపట్టారు. మండలంలోని హుమ్నాపూర్ గ్రామానికి చెందిన పుల్ కూర్తి రాజు (అలియాస్ జేసిబి రాజు) 500 / 600 సామర్థ్యం గల నాలుగు టిప్పర్ల మట్టిని ప్రమాదకర గుంతల్లో జేసిబి ద్వారా ఆదివారం మరమ్మతులు చేయిం చారు. ఆగస్టు 29న "జనం సాక్షి" అత్యంత ప్రమాదకరంగా మారిన రోడ్డు దుస్థితి పై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. స్థానిక తహసిల్దార్ ప్రభు, ఎస్సై సుజిత్, ఉప తహసిల్దార్ రాజిరెడ్డిల అధికారుల ఆదేశం మేరకు సానుకూలంగా స్పందించిన యువకుడు పుల్ కూర్తి రాజు ప్రమాదకర గోతుల్లో ఐదు టిప్పర్ల మేర మట్టి వేసి ప్రమాదాల జరక్కుండా చేయూతను అందించారు. మట్టి వేసి ప్రమాదాల జరక్కుండా చూపడం పట్ల పలువురు ప్రయాణికులు, వాహన చోదకులు సంతోషం వ్యక్తం చేశారు.



# యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌ల నియామకం

**కృష్ణ, (జనం సాక్షి):**
కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా బి తారెశ్ ఖాన్ దొడ్డి, కో కో ఆర్డినేటర్ గా బాబు కృష్ణ, కుసుమూర్తి నియించడం జరిగి ందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపైన నమ్మకంతో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా హెడ్ మను జైన్, బాధ్యతగా అప్పగించారు. కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షుడు పల్లె సురేష్, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉత్సాహం నింపిందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ నాయకులు వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిన్న శంకరంపేట ఆగస్టు 31 (జనం సాక్షి)**
చిన్న శంకరం పేట మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1991- 1992 బ్యాచ్‌కి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి వారి ఉపాధ్యాయులు శంకర్, బి రాములు, విశ్వనాథం, మాణిక్యం, రాజేశ్వర్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ 33 సంవత్సరాలు అనంతరం మిమ్మల్ని కలుసుకోవడం మీ కుటుంబ సభ్యులను కలుసుకోవడం చాలా సంతోషంగా గర్వంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగం సత్య నారాయణ, వేణుగోపాల్, జాల రాము, వీ రాజు, కే శ్రీనివాస్, సంగీత, మంగమ్మ, అనసూయ, రాగి అశోక్, ఆంజనేయులు, వెంకటేష్,డి రాములు, పి బాబు, 56 మంది మిత్రులు స్నేహితు రాన్ల కుటుంబ సభ్యులతో హాజరు అయ్యారు.

# ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లు నియమించాలి

**– యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్**

**చేర్యాల ఆగస్టు 31 (జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ప్రమోషన్ల ద్వారా ఏర్పడ్డ ఖాళీ పోస్టులలో విద్యా వాలం టర్లను నియమించి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో గల ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను ప్రమోషన్ల ద్వారా నియమించారు. దీని ద్వారా ఉన్నత పాఠశాలలో ఉన్న అన్ని ఖాళీ పోస్టులు భర్తీ కావడం జరిగింది. కానీ ప్రాథమిక పాఠశాల యందు ఐదు తరగతులకు గాను పాఠశాలకు ఒక ప్రధానోపా ధ్యాయుడు, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండవలసిన పరిస్థితులలో చాలా పాఠశాలలో దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు. దానివల్ల ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేక పోతున్నారు. అదే క్రమంలో ఇప్పుడు ప్రాథమిక పాఠశాలల నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమో షన్లు రావడం జరిగింది. దీనివలన చాలా పాఠశాలలో ఉపాధ్యా యుల సంఖ్య తగ్గిపోయి ంది. కావున ప్రాథమిక పాఠశాలలో ఏర్పడ్డ ఖాళీ పోస్టులను కనుగుణంగా విద్యా వాలంటర్లను నియమించి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.



# దూప్ సింగ్ తండా ముంపుకు గురైన బాధితులకు మాజీ ఎమ్మెల్యే అండ



## 70 బాధిత కుటుంబలకు నిత్యవసర సరుకులు అందజేత

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి శనివారం దూప్ సింగ్ తండాలో పర్యటించారు. బాధితుల బాధను చూసి విని చలించిపోయి 70 బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు ఆదివారం పంపించారు. ఈ నిత్యవసర సరుకులు హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలసి ఆదివారం దూప్ సింగ్ తండాలో బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికీ ప్రభుత్వం దూప్ సింగ్ తండా బాధితులకు ఎలాంటి సహాయ సౌకర్యాలపై స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. నేటి వరకు ఆర్థిక సహాయం సైతం అందిచలేదని అయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వాడి మాజీ సర్పంచ్ యామి రెడ్డి,నాయకులు సిద్దిరామ్ రెడ్డి,బిక్షపతి రెడ్డి,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మేకల. సాయిలు, అశోక్,మల్లయ్య, రవి, దేవి సింగ్, పెంట్య, బద్రు, సురేష్,వెంకట్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపరాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని**

# నేడే రౌండ్ టేబుల్ సమావేశం

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 31(జనం సాక్షి)**
ఇటీవల ఖాళీ అయిన భారత ఉపరాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికలో బరిలో ఉన్న ఇద్దరు విశిష్ట వ్యక్తుల్లో ఎవరి ప్రత్యేకతలు వారికి ఉన్నప్పటికీ దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ లౌకిక విలువల పరిరక్షణ, సౌభ్రాతృత్వ జీవన మాధుర్యాల వికాసం కొరకు ప్రతిష్టాత్మక పదవి బాధ్యతలు నిర్వహించగల జ్ఞానం, నేర్పు, సమర్థత గల నిజాయతీ సుగుణాలు సంమృద్ధిగా ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ఎన్నుకోవడం ఎంతో అవసరమని దేశవ్యాప్తంగా పౌరసమాజం భావిస్తున్నదనీ,మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లానుండి ఉపరాష్ట్రపతిని ఎన్నుకొనే ప్రక్రియలో ఉమ్మడి జిల్లా ప్రజల ఆకాంక్షలు ప్రతిబింభించే విధంగా మనకున్న ఇద్దరు పార్లమెంటు సభ్యులు కూడా తమ విలువైన ఓటును సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తీ, నిష్కళంక న్యాయకొవిధుడూ, దేశ ప్రజల పట్లా, ప్రజాస్వామ్యం పట్లా విశేష గౌరవ మర్యాదలూ, నిజాయతీగల మేధావి అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజయం కోసం సహకరించాలని కోరుతూ నేడు సోమవారము సెప్టెంబర్ 1న సా. 4గం.కు స్థానిక టీజెఎస్ కార్యాలయంలో జరుపుతున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గద్వాల అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ ఎండి ఇక్బాల్ పాషా సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# డిఎంహెచ్‌ఓ శ్రీరామ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



**కౌడిపల్లి ఆగస్టు 31, (జనంసాక్షి)**
ఇద్దరు విద్యార్థుల మృతి తో కదిలిన జిల్లా యంత్రాంగం వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన సుశాంత్ చారి, (10) 5వ తరగతి చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన సుమన్, 10వ తరగతి చదువుతున్నారు. ఒకేరోజు ఇద్దరు విద్యార్థుల మృతితో తునికి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సుశాంత్‌కి వారం రోజుల క్రితం జ్వరం రావడంతో కుటుంబీకులు సంగారెడ్డి లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. జ్వరం తగ్గకపోవడంతో కూకట్పల్లిలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తునికి గ్రామానికి చెందిన మరో



విద్యార్థి స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అతనికి జ్వరంతోపాటు మూర్ఛ రావడంతో కుటుంబీకులు నర్సాపూర్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో రెండు రోజులు చికిత్స చేయించారు తర్వాత హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రోజు మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్పందించి జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో శ్రీరామ్ కు ఆదేశాలు జారి చేశారు. డిఎంహెచ్వో శ్రీరామ్, కౌడిపల్లి పిహెచ్‌సి డాక్టర్ శ్రీకాంత్, తో కలిసి తునికి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. తునికి గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి గ్రామంలో ఏ ఒక్కరికి డెంగ్యూ, మలేరియా, వంటి కేసులు లేవని నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సృజన, పీహెచ్సీ డాక్టర్ శ్రీకాంత్, ఎంపీహెచ్‌ఏ శ్రీధర్ రెడ్డి, హెచ్‌ఈఓ మల్లికార్జున్, హెచ్ ఈ ఓ శకిల్, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మౌనిక, శివ,సూపర్వైజర్ రమేష్, రాధాకృష్ణ, సుశీలమ్మ, ఏఎన్ఎం డి లక్ష్మి, కే రేణుక, ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ కళిముల్లా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీ సౌజన్య,తో కలిసి గ్రామంలో సానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో గణపతి నిమజ్జనం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం మూడు రోజులపాటు విశేషంగా పూజలు అందుకొని శనివారం రాత్రి ఘనంగా నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి తరలి వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం జిల్లా పోలీసులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీసులు ఏకరూప దుస్తులు ధరించి పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఆర్ ఐ. నరసింహ, జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

**గణపతి మండపంలో హన్మంత్ రావు పూజలు**



**శివ్వంపేట ఆగస్ట్ 31జనంసాక్షి:**
మున్నూరుకాపుల అభ్యున్నతి, ఐక్యతాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంత్ రావు శివంపేట గ్రామంలోని మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేహెచ్ఆర్ గణపతి దేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత హనుమంతరావును శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శాస్త్రుల శ్రీహర్షశర్మ, నాయకులు బాధే జయకుమార్, వారాల గణేష్, వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, వజ్జ నాగరాజు, ప్రవీణ్, సత్తిష్, వజ్జ తనీష్ రావు, మీనాజీపేట కుమార్, వజ్జ లక్ష్మణ్, ఇసుగారి మల్లేష్, వంశీ, సానే ఆనంద్, సాయి, రాజు లతో తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మట్టి విఘ్నేశ్వరుని నిమజ్జనం చేసిన యువకులు**



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 31(జనం సాక్షి)**
గద్వాల పట్టణంలోని పాత బస్టాండు లోని వర్ష మొబైల్ షాప్ నందు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని కృష్ణానది లో యువకులు ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. నది ఒడ్డున ముగింపు పూజలు చేసి తమ కోరికలు తీర్చి విఘ్నాలు తొలగాలని కోరినట్లు యువ కులు తెలిపారు. యుత్ సభ్యులు నగేష్, ధరూర్ రవి, గోవింద్, జగదీష్, రాజ నరసింహ, జయసింహ,శివ శంకర్, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**లింగమయ్య కాడి గణపతి వద్ద అన్నదానం**



**చిన్న శంకరంపేట ఆగస్టు 31 (జనం సాక్షి) :** మండలంలోని గజ గట్లపల్లి గ్రామంలో లింగమయ్య కాడి గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి యూత్ సభ్యులు పాల్గొని అన్నదాన కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికి అన్నదానం కార్యక్రమం జరిపించారు. కార్యక్రమంలో గ్రామస్తులం దరూ అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.

**శ్రీ సిద్దేశ్వర మందిరంలో గణేష్ నిమజ్జనం**

**- భజన మండలి సభ్యులకు సన్మానం**




**మొగుడంపల్లి, ఆగష్టు 31(జనం సాక్షి):**
మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర మందిరం లో గణేష్ ఐదవ రోజు నిమజ్జనం సందర్భం గా భగత్ సింగ్ యూత్,సిద్ధేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన మండలి సభ్యుల ను శాలువాలు,గణేష్ మెమోంటోతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. మందిర ప్రాంగణం భజనలు, హారతులతో మార్మోగింది.

**వక్రతుండ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద్ వితరణ**



**నంగునూరు, ఆగష్టు 31 (జనం సాక్షి)**
నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఆదివారం రోజు వక్రతుండ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు, కమిటీ సభ్యులు గ్రామస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**గణపయ్యను నిమజ్జనం చేస్తున్న చిన్నారులు**

**మహమ్మదాబాద్/గండీడ్ : ఆగష్టు 31 (జనంసాక్షి) :** గణేష్ ఉత్సవాల సందర్భంగా గాధిర్యాల్ గ్రామాలలో మండపం దగ్గర భక్తులకు అన్నదన కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. ఆదివారం మహ్మదాబాద్ భాష్యం విద్యా కేతన్‌లో ఆధీనంలో చిన్నారులతో గణేష్ నిమజ్జనం చేశారు. ప్రత్యేకంగా నంచర్ల గ్రామంలో గణపతికి ముస్లిం సోదరుడు కండక్టర్ ఉషన్ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. గణనాథుడికి ఉండ్రాల పైయిసాలతో అన్నప్రసాదులతో నైవేద్యలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాలలో కోలాటం భజన దాండియా ఆటపాటలతో యువతి యువకులు గ్రామస్తులు ఉత్సాహంగా ఆటలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోట్ల రాములమ్మ,మాజీ ఉపసర్పంచి బి, రామకృష్ణ, రమణరెడ్డి, ఇ హన్మంత్ గౌడ్, శీలం హన్మంత్,జి చంద్రయ్య,జి పాండు,కోట్ల రాములు,కే వెంకటయ్య, పుట్టి శంకరయ్య, యువకులు గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆంజన్న గర్భగుడి పునర్నిర్మాణానికి దాతల విరాళం

**మక్తల్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** బిజ్వార్ శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి బిజ్వార్ గ్రామ రైతులు గుయ్యాలి నాగిరెడ్డి 111111, ఉప్పు మారుతి 51111, మీదిగేరి గణేష్ 50000, మరికల్ కుర్వ శ్రీనివాస్ 51000 రూపాయల విరాళాలను ఆలయ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి కి అందచేశారు. రాజకీ యాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో ఆల యం పూర్తి చేయుటకు కృషి చేయాలని తెలిపారు. చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు కూడా గర్భగుడి పునర్నిర్మానానికి సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృధి సభ్యులు రాజప్ప, నాగరాజు చారి, గోవింద్ రెడ్డి, వెంకప్ప గౌడ్,రాఘవేంద్ర, పత్తి ఆంజనేయులు, వెంకటప్ప, అశోక్, రామలింగం గౌడ్, హనుమంతు, గుయ్యాలి గోపాల్ రెడ్డి,తులసీదాస్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా వర్కూర్ మల్లారెడ్డి



**మాగనూరు (జనం సాక్షి)**
ఉమ్మడి మండల అధ్యక్షులుగా మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయ ఆవరణలో ఉమ్మడి కృష్ణ, మాగనూరు మండలం రెడ్డి సేవ సమితి ఎన్నికలు నారాయణపేట జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు వెంకటరామారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ రెడ్డి సేవ సంఘం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహిం చారు. అధ్యక్షులుగా మల్లారెడ్డి. వర్కూరు, ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాగనూరు, సు గిరెడ్డి పుంజనూరు, ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి మైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అరవింద్ రెడ్డి ముడుమాల్, చంద్రశేఖర్ రెడ్డి నేరడ గమ్, కోశాధికారి గోపాల్ రెడ్డి అడవి సత్యారం, సహ కోశాధికారి రాఘవేందర్ రెడ్డి కోల్పూరు సలహాదారులుగా రాఘవా ఒడ్డి వడ్వా టు, అనిల్ కుమార్ రెడ్డి గజరం దొడ్డి, బాల్ రెడ్డి కొత్తపల్లి, రామ కృష్ణారెడ్డి ఊ జ్జిల్లి, నరేందర్ రెడ్డి మాగనూరు, గోపాల్ రెడ్డి మందపల్లి, గోపాల్ రెడ్డి పెగడబండ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ప్రహల్లాద రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ఉమ్మడి జిల్లా నాయకులు లింగారెడ్డి, నారాయణపేటజిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, శివరాం రెడ్డి, మహిపాల్ రెడ్డి,ఉట్కూరు మండల అధ్యక్షులు జయప్రకాశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తిప్పారెడ్డి, అనిమిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఉమ్మడి మండలా రెడ్డి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వహకులు భద్రత పరమైన సూచనలు పాటించాలి : యస్ఐ



**మక్తల్, ఆగస్టు 31 (జనంసాక్షి)**
మక్తల్ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు విగ్రహాల వద్ద పాయింట్ బుక్స్ ను తనిఖీ చేశారు. మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు, క్రమబద్ధమైన క్యూలైన్ సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు మంటపం వద్ద తప్పనిసరిగా వుండాలని అన్నారు. పాయింట్ బుక్‌లో ప్రతి రోజు విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు నమోదు చేయాలని సూచించారు. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు సహకరించాలని, ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, కరెంట్ వైర్లు తో జాగ్రత్తగా ఉండాలని, భక్తులు దర్శనానికి వచ్చే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, డీజేలు వాడరాదని, రాత్రి 10 తర్వాత సౌండ్ బాక్స్ లు బంద్ చేయాలని, గణేష్ ఉత్సవాలను, శాంతియుతంగా నిర్వహించుకోవాలని, అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.